www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00
Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 299 | మంగళవారం | 29 ఏప్రిల్, 2025




## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

### రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.



02

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.



02



## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కేసీఆర్

### తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి

### బిఆర్ఎస్ మరితం పతనం ఖాయమన్న బండి

**ప్రజానావ, హైదరాబాద్:** బీఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని

మిగతా 2 లో

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ అక్కసు

## నేను సీఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కేసీఆర్

అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత

నమ్ముకున్న వారికే పదవులు వస్తాయి

జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు



**ప్రజానావ, హైదరాబాద్:** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో

మిగతా 2 లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

కానరాని మహిళలు

కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



03

## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం

పహల్గామ్ దాడిపై బీబీసీ వార్తకు కూడా ఖండన




03

## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సీఎం రేవంత్



02

## రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి విమర్శలు



03



## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

### నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు

దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు

ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



03

ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు

అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్

కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి





04

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

### పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం

### భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయం

### ఉరేసుకుని టెన్త్ విద్యార్థి బలవన్మరణం



02

## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

### గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా



02

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..





# ప్రభుత్వంపై కేసీఆర్ అక్కసు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేం దుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.



## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

**ప్రజానావ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు. జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కేసీఆర్



మొదటి పేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్ కుటుంబం సంపాదించుకుందని బండి సంజయ్ విమర్శించారు.

## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సీఎం రేవంత్

**ప్రజానావ, హైదరాబాద్ :** హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్త్వంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

### రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్28 :** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయం

### ఉరేసుకుని టెన్త్ విద్యార్థి బలవన్మరణం

**ప్రజానావ, హైదరాబాద్ :** నగరంలోని అల్వాల్, వెస్ట్ వెంకటాపురంలో విషాదం చోటుచేసుకుంది. పరీక్షల్లో విఫలమవుతాననే భయం ఓ లేత ప్రాణాన్ని బలితీసుకుంది. వర్గల్ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న సంజయ్ కుమార్ (15), ఫలితాల వెల్లడికి ముందే తీవ్రమైన ఆందోళనకు గురయ్యాడు. ఇటీవలే టెన్త్ పరీక్షలు ముగియడంతో సంజయ్ సెలవుల కోసం ఇంటికి వచ్చాడు. అయితే, మరో రెండు రోజుల్లో ఫలితాలు రానున్నాయనే వార్త అతని మనసులో భయాన్ని నింపింది. స్నేహితులు చెప్పిన మాటలు మరింత కలవరపెట్టడంతో, పరీక్షల్లో తప్పకుండా ఫెయిల్ అవుతాననే నిర్ణయానికి వచ్చేశాడు. ఈ భయంతోనే ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని తన జీవితాన్ని ముగించాడు. చిన్న వయసులోనే సంజయ్ తీసుకున్న ఈ తీవ్రమైన నిర్ణయం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. మార్కులు, ఫలితాలు కేవలం ఒక అంచనా మాత్రమేనని, జీవితం వాటికి ఎంతో అతీతమైనదని చెప్పే ప్రయత్నం చేయడంలో సమాజం ఎక్కడో విఫలమైందని ఈ ఘటన గుర్తుచేస్తోంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, ఫలితాల భయం ఎంత తీవ్రంగా ఉంటుందో ఈ ఉదంతం కళ్లకు కడుతోంది. సంజయ్ మరణం అతని కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ దుఃఖ సమయంలో వారిని ఓదార్చడం ఎవరి తరమూ కాదు. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని నింపడం, పరీక్షలను కేవలం ఒక మైలురాయిగా చూడటం నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

### గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా

**ప్రజానావ, హైదరాబాద్ :** గ్రూప్-1 పై పిటిషన దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనం లో అవకతవకలు చోటు- చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

**తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు**

**అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్**

**కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి**

**ప్రజానావ, నల్గొండ :** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్ధాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్ధాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.





## బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి

**ప్రజానావ, హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం హైదరాబాద్ లో బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం క్షేత్ర లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు

## జనగామలో బీఆర్ఎస్ నాయకుడు ఆత్మహత్య

### ఉరి వేసుకొని ప్రవీణ్ మృతి

### జనగామ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. పల్లా పరామర్శ





**ప్రజానావ, జనగామ:** వరంగల్లో కెసిఆర్ సభ జరిగిన తెల్లవారి జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచకు చెందిన బీఆర్ఎస్ పార్టీలో చెరుకైన నాయకుడు పానుగంటి ప్రవీణ్ సోమవారం ఉదయం ఉరి వేసుకొని మృతి చెందారు. దీంతో ఒక్కసారిగా జిల్లా పార్టీ నాయకుల్లో విషాదంతో పాటు విస్మయం వ్యక్తం అవుతుంది. పార్టీ పట్ల వీరాభిమానాన్ని ప్రదర్శించే ప్రవీణ్ ఆత్మవిశ్వాసంతో కనిపించేది కానీ ఇలా ఎందుకు ఆకస్మాత్తుగా ఉరివేసుకొని చావాల్సి వచ్చిందో అర్థం కావట్లేదు అంటూ సన్నిహితులు పేర్కొంటున్నారు. అది కూడా గులాబీ రంగు పార్టీ కండువాతో ఉరివేసుకొని టిఆర్ఎస్ పార్టీ పట్ల ఆయనకున్న అభిమానాన్ని చావులో కూడా చాటుకున్నారు . మృతుడు ప్రవీణ్ కు భార్య సువార్త తోపాటు ఇద్దరు బిడ్డల్లో పెద్ద పాప కాగా రెండవ సంతానం అబ్బాయి. ప్రవీణ్ భార్య సువార్త13వ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేసి కొద్ది తేడా ఒక్క ఓటు తేడాతో ఓడిపోయిన సంఘటనతో ఎలాగైనా మళ్ళీ రాజకీయాల్లో గెలిచి తీరాలనే పట్టుదలతో పార్టీకి అంకితం అవుతూ అనేక కార్యక్రమాల్లో ప్రవీణ్ పాల్గొనేవాడు. ఇలాంటి చురుకైన నాయకుడు అర్థాంతరంగా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పట్ల ఆయన స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఆత్మహత్యకు గల అసలైన కారణాలు ఇంకా తెలియలేదు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కారణమేదైనా సరే కానీ సమస్యల పరిష్కారానికి ఆత్మహత్య పరిష్కారం కాదు అన్న నగ్న సత్యాన్ని పదిమందికి ధైర్యం చెప్పాల్సిన వారు కూడా ఆత్మవిశ్వాసం కోల్పోతూ చిన్నచిన్న సమస్యలకే తల్లడిల్లి పోతూ అర్థాంతరంగా జీవితాలు ముగించడం ఆత్మహత్యలు చేసుకోవడం చాలా విచారకరం. యువతలో పెరుగుతున్న నైరాశాన్ని తొలగిస్తూ వారిలో నిజమైన ఆత్మవిశ్వాసాన్ని నింపే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది . ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్ల పరామర్శించి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## వాహనాలు అడ్డుకోవడం దారుణం

### అధికారుల తీరుపై మండిపడ్డ పెద్ది



**ప్రజానావ, హన్మకొండ :** హన్మకొండ జిల్లా అధికారులపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బిఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్న ఆర్టిఎ అధికారులు తీరు సిగ్గు మాలిన చర్య అని ఆయన ఆరోపించారు. నా లాంటి వాడు అక్కడ ఉంటే బట్టలు ఊడతీసి కొట్టేవాణ్ని అని ఆయన వ్యాఖ్యానించారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రవర్తించారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తొొత్తు లాగా పోలీసులు వ్యవహరించారని ఆయన మండిపడ్డారు, ప్రజలను కావాలనే భారీకేట్లు- పెట్టి అడ్డుకున్నారని, నిన్న బీఆర్ఎస్ సభ వద్ద పోలీసులు అసలు డ్యూటీనే చేయలేదన్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ సభకు సహకరిస్తామని చెప్పి పోలీసులు మా దగ్గర డబ్బులు తీసుకున్నారని, ఒక రాజకీయ పార్టీ నుండి మొట్టమొదటిసారిగా డబ్బులు తీసుకున్న చరిత్ర పోలీసులకే దక్కుతుందని తీవ్రంగా ఆరోపించారు. పోలీసులు కుట్రపూరితంగా సభను చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.



# పసలేని ప్రసంగం.. ఊక దంపుడు ఉపన్యాసం

### కేసీఆర్ సభ పై కాంగ్రెస్ విసుర్లు

### మాయ మాటలు ఇక పనిచేయవు

**ప్రజానావ, కొడకండ్ల :** రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, పాలనను నిర్వీర్యం చేసిన కేసీఆర్ మరోసారి బహిరంగంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారనీ కొడకండ్ల మండల కాంగ్రెస్ ఆరోపించింది పార్టీ అధికార ప్రతినిధి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశ గాని నాగరాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ జిల్లా కార్యదర్శి ధర్మరపు బిక్షపతి పట్టణ శాఖ అధ్యక్షులు మసురం రవీందర్ ల తో కలిసి సోమవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు ప్రజలు కేసీఆర్ బురిడిని తిప్పి కొట్టారన్నారు. సభలో వందల కోట్ల రుపాయలు ఖర్చు చచేసినా హాళ్లు ఖాళీగా కనిపించాయంటే ప్రజల గుండె ధ్వని ఏమిటో స్పష్టం అవుతోందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ, కేసీఆర్ మాటలు మాత్రం ఇంకా హామీల మోతకే పరిమితమయ్యాయన్నారు నిరుద్యోగ భృతి ఇవ్వడం, ధరణిలో అక్రమాలను పై స్పందించకపోవడం డబుల్ బెడ్ రూంలు నిర్మించడం లాంటి వాగ్దానాల గురించి ఒక్కమాట మాట్లాడలేదు. “కాళేశ్వరం ముంపు కుంభకోణం గురించి ఒక్క మాటైనా చెప్పారా?”, “రాష్ట్రంలో మిగిలిన అప్పులపై జవాబు చెప్పారా?” అంటూ వారు నిలదీశారు. ప్రజలు ఇప్పుడు “ఇంకా ఈ సభతో ప్రజలను మోసం చేయాలని చూస్తే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని తిరస్కారమే ఎదురవుతుంది” వారన్నారు వరంగల్ గడ్డపై మీటింగ్ పెట్టారు అభివృద్ధి మాత్రం సిరిసిల్ల గజ్వేల్ సిద్దిపేటకు మీటింగ్ మాత్రం వరంగల్ లో పెట్టడం సిగ్గుచేటు అని వారన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాన్ని హేళన చేసి ఈరోజు లక్ష్మణ్ బాపూజీ పేరును ఎలా గుర్తు చేసుకుంటున్నారో ప్రజలు చూస్తున్నారన్నారు మిమ్మల్ని రాళ్లతో కొట్టే సమయానికి ఉద్యమాన్ని విద్యార్థులు కోదండరాం నెత్తిన వేసుకొని తెలంగాణ సాధించి రాళ్లదాడి నుండి మిమ్మల్ని తప్పించింది నిజం కాదా తెలంగాణ పదాన్ని నాటి అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచ్చరించిన ప్రణయ భాస్కర్ ఆనాడు చంద్రబాబు నాయుడు వ్యతిరేకిస్తే కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నారు కదా ఎందుకు స్పందించలేదు సకలజనుల సమ్మె సాగరహారం ట్యాంకుబండ్ ముట్టడి జరిగినప్పుడు బాష్పవాయువు గోళాలతో దాడులు జరిగినప్పుడు దెబ్బలు తిన్నది విద్యార్థులు కోదండరాం మరిమీరు ఎందుకు ఆ ఆ సభలలో కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ ను విలన్ అంటూ అబద్దాలతో కాలం గడుపుతున్న కేసీఆర్ గారు తెలంగాణకు అతిపెద్ద విలన్ మీ కుటుంబమే ఆమరణ నిరాహార దీక్షను మీరు ఎన్ని రోజులు చేశారు మీరు చేసిన దీక్షకు కేంద్రం నుంచి దూతగా ఎవరు వచ్చి మీతో దీక్షను విరమింపజేశారు చెప్పండి మీరు చేసిన ఆమరణ నిరాహార దీక్ష తో పొట్టి శ్రీరాములు గారు చేసిన ఆమరణ నిరాహార దీక్షకు విలువ లేకుండా పోతుంది. భారీ అవినీతికి పాల్పడేందుకే స్కెచ్ వేసి ప్రాజెక్టులు నిర్మాణం చేసి కాంట్రాక్టు పనులను ఆంధ్రులకు అప్పగించి కోట్లు కొల్లగొట్టుకున్నది మీరు మీ కుటుంబం కాదా రైతుబంధు మల్లారెడ్డి వారికే ఉపాధి అయింది కంటి వెలుగు చెరువుల చేపల పంపిణీ గొర్రెల పంపిణీ కాంట్రాక్టులు తమ పార్టీ కార్యకర్తలకే కేటాయించి దోచుకున్నది మీరు కాదా గురుకులాలు కేజీ టు పేజీ ఏవి, ధర్నా చౌక్ లు ఎత్తివేసి ధర్నాలు మా పరిపాలనలో లేవంటే ఎట్లా సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు 500 చొప్పున బోనస్ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తుంది మీ కార్యకర్తలకు మీకు పండించిన పంటకు రాకపోతే చెప్పండి అధికారులతో జరిగిన తప్పిదాన్ని సవరించి మీకు బోనస్ అందే విధంగా చూస్తాం అంతేకానీ సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇవ్వడం లేదని మాయమాటలు చెబితే వినయ్ స్థితిలో రైతులు లేరన్న విషయాన్ని మీరు గ్రహించాలి కేసీఆర్ గారు మీ ప్రభుత్వ హయాంలో చేసిన కొద్దిపాటి పనులు ఒకే సంవత్సరంలో చేశారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు సమయం ఉంది అంచలవారిగాఐదేళ్లలో అన్ని పనులు పూర్తి చేసి రానున్న ఎన్నికల్లోకి వెళ్తాం మరొకసారి అధికారంలోకి వస్తాం అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామని బాండ్ పేపర్లు రాసి ఇచ్చింది మీ బిజెపి పార్టీ మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఎక్కడ బాండ్ పేపర్లు ఇవ్వలేదు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తుంది ఆ విషయాన్ని మీరు గ్రహించాలి రుణమాఫీ రెండు లక్షల లోపు ఉన్నవారికి మాఫీ చేయడం జరిగింది మీకు గాని మీ పార్టీ నాయకులకు గాని మాఫీ కాకుంటే వివరాలు అధికారులకు ఇవ్వండి మాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారు మహిళల ఉచిత బస్సుపై మీరు చేసిన కామెంట్లు మహిళలను ఎంతగానో ఆవేదనకు గురి చేశాయి మహిళల ఉచిత ప్రయాణానికి బిఆర్ఎస్ వ్యతిరేకమా అనుకూలమా చెప్పండి గడిచిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బోల్తాపడ్డారని కేసీఆర్ అనడం విడ్డూరం బోల్తా పడింది ప్రజలు కాదు టిఆర్ఎస్ నాయకులే 100 ఎమ్మెల్యే స్థానాలు 16 ఎంపీ స్థానాలు గెలుస్తామని బోల్తా పడింది టిఆర్ఎస్ నాయకులు మాత్రమే ఉచిత కరెంటు కాంగ్రెస్ దే మిషన్ భగీరథ పూర్తి కాకుండానే ఓట్లు అడిగారు అధికారులను అడ్డుపెట్టుకొని రెండోసారి అధికారాన్ని చేపట్టారు ఈరోజు పోలీసులను అధికారులను నిందిస్తున్నారు హైడ్రా ఎన్ కన్వెన్షన్ కూల్చినందుకు మీకు ఎందుకు బాధ మీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరుతో భూములు అమ్మ లేదా మీరు భూములు అమితే ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మితే మరొక రూలా అభివృద్ధి పనుల కోసం నాడు చంద్రబాబు నాయుడు రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి భూమిలో అమ్మినవారే ఉస్మానియా యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెసర పెట్టింది మీరు కాదా విద్యార్థులు తిరుగుబాటు చేస్తే తోకముడిచి వెళ్లలేదా యాదగిరిగుట్ట అభివృద్ధి వెనుక భూ రియల్ మాఫియా లేదా గుట్ట చుట్టుపక్కల 30వేల ఎకరాలకు పైగా భూములు మీ కుటుంబాలవి కావా మీ ప్రభుత్వ హాయంలో మంత్రివర్గ విస్తరణ చేసిన వెంటనే హరీష్ రావుకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు ఏడాది పాటు ఎందుకు వెయిటింగ్ లో పెట్టారు. ఈటెల రాజేందర్ ను పార్టీ నుంచి ఎందుకు గెంటివేశారు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను ఎందుకు తొలగించారు. మీటింగ్ కు వస్తున్న ప్రైవేటు బస్సులను ప్రభుత్వం అడ్డుకొని నోటీసులు ఇస్తుందని చెప్పడం ఎంతవరకు సబబు రవాణా శాఖ ఆర్టీసీ సంస్థ బస్సులను ప్రభుత్వం మీ మీటింగుకు పంపించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత ఒక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం ది మాత్రమే గత మీ ప్రభుత్వ హయాంలో తుక్కుగూడ రాహుల్ గాంధీ సమావేశానికి ఖమ్మం సమావేశాలకు బస్సులు అడుగుతే ఇవ్వకుండా ప్రైవేట్ బస్సులను రానివ్వకుండా ఇబ్బంది పెడితే ప్రజలే స్వచ్ఛందంగా సొంత వాహనాలలో వచ్చి మీకు బుద్ధి చెప్పింది నిజం కాదా పోలీసులు జనాలను అడ్డుకుంటున్నారని మాజీ మంత్రి దయాకర్ రావు పదేపదే మీటింగులో స్పందించడం సిగ్గుచేటు పోలీసులతో ఇతరుల సదస్సులు సమావేశాలను అడ్డుకున్న చరిత్ర దయాకర్ రావు నాడు టిఆర్ఎస్ పుట్టింది తెలంగాణ కోసం కాదు కేసీఆర్ టిఆర్ఎస్ ను పుట్టించింది రవాణా శాఖ మంత్రి పదవి కొరకు మాత్రమే నాటి చంద్రబాబు హయాంలో రవాణా శాఖ మంత్రి పదవి తిరిగి ఇవ్వలేదని పార్టీకి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం సాధించాలని పేరుతో పార్టీని పెట్టింది నిజం కాదా మీ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు కాంట్రాక్టర్లకు సర్పంచులకు ఏళ్ల తరబడి బిల్లులు ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేశారు చాలామంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే ఒక్కరినైనా పరామర్శించార ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఖమ్మం జిల్లా నుంచి ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ గుంజుకున్నప్పుడు గత 15లుగా మౌనంగా ఉండి ఏం చేశారు ఎందుకు స్పందించలేదు ఎందుకు కేంద్రాన్ని నిలదీయలేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్లతో కలిసి పడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లు బహిరంగంగా చెప్పిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పైన చర్యలు తీసుకోకపోగా ఎందుకు సమర్థిస్తున్నారు మీ సమంత ఉత్తుత్తదే మీ ప్రసంగంలో పసలేదు అందుకే ప్రజలు మధ్య మధ్యలో గొడవకు దిగారన్న విషయాన్ని మీరు గుర్తించండి కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన వారికి మీరు మౌనం పాటించడాన్ని మేము స్వాగతిస్తున్నాం అలాగే ఎస్-ఎల్ బీసీ లో ప్రమాదం జరిగి గల్లంతయిన కార్మికుల పట్ల మీ స్పందన ఏమిటి మరణించిన కుటుంబాలకు ఎందుకు మౌనం పాటించలేదు 2018లో మీ ప్రభుత్వ హయాంలో కొండగట్టు వద్ద ఆర్టీసీ బస్సు బోల్తాపడి 63 మందికి పైగా చనిపోతే ఎందుకు మీరు పరామర్శించలేదు నిన్న జరిగిన సదస్సులో ఎందుకు మౌనం పాటించలేదు సభ విజయవంతనికి సహకరించారని తక్కలపల్లి రవీందర్ రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారి పేర్లు మాత్రమే చెప్పారు సభ విజయవంతంలో దయాకర్ రావు గారి పాత్ర లేదా మీ పార్టీ నుంచి వెళ్ళిపోతున్నట్లు దూరమవుతున్నట్లు మీకు ఏమైనా సమాచారం ఉందా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి పై ఓడిపోయి దిక్కుముక్కు లేక కొట్టుమిట్టడుతున్నాడు అందుకోసమే దయాకర్ రావు గారి పేరు ప్రస్తించలేదాగడచిన అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీ గౌరవ పరాజయానికి పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఒక సీటు కూడా రాకపోవడానికి కారణాలను ఈ సదస్సులో ఎందుకు విశ్లేషించలేదు మీరు ఒక్కసారి ఆత్మ విమర్శలు చేసుకోవాలని ఈ సందర్భంగా మేము కోరుచున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరగాని క్రాంతి కుమార్ కుందూరుఅమరేందర్ రెడ్డి అందే యాకయ్య పసునూరి మధుసూదన్ బత్తులవెంకన్న అందే శ్రీవర్ధ గుంటుక తిరుపతమ్మ తిరుమనీ బిక్షం రాయపురం ఉప్పలయ్య గఫూర్ పాల్గొన్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

**ప్రజానావ, నల్లగొండ :** జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ట్రయల్ రన్‌లో ఉండగానే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పహల్గాం దాడిపై అనుచిత పోస్ట్

### బోజ్‌పురి గాయనిపై కేసు నమోదు

**లక్నో,ఏప్రిల్ 28 :** ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్ద్వందంగా ఖండిస్తుంటే, భోజ్‌పురి గాయని..నేహా సింగ్ రాథోడ్ మాత్రం భద్రతా వైఫలంయం అంటూ పోస్ట్ చేసింది. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీ-వలి పహల్గామ్ ఉగ్రవాద దాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది. దేశానికి తమ వంతు అండగా ఉండాల్సి భారత పౌరురాలు, గాయని అయి ఉండీ కూడా ఏ మాత్రం సిగ్గులేకుండా నిస్సిగ్గుగా మోడీ ప్రభుత్వంపై రాజకీయం చేస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పహల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీ ఇప్పుడు బీహార్‌లో ఓట్లు- అడుగుతారని ఆమె చేసిన వీడియోను పాకిస్తాన్ జర్నలిస్టుల బృందం నిర్వహిస్తున్న హ్యాండిల్ తిరిగి పోస్ట్ చేయడంతో లక్నోలోని హజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసు నమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది.

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్



**ప్రజానావ, హైదరాబాద్ :** పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

**నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు**

**దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు**

**ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్**



**శ్రీనగర్,ఏప్రిల్28 :** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్మఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

**డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం**

**పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 28 :** భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22వ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ దాడిని

'తీవ్రవాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భారతీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలిటెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని, బాధితుల పట్ల అగౌరవాన్ని సూచిస్తుందని కేంద్రం తన లేఖలో పేర్కొన్నది. ఉగ్ర దాడి తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేశారని ప్రభుత్వం విమర్శించింది. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని బిబిసికి సూచిస్తూ, ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా విదేశాంగ శాఖ తన లేఖతో పాటు- పంపింది. 'ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొనడంపై బిబిసికి ఒక లేఖ పంపడమైంది. ఎంఇఎ విదేశీ ప్రచార విభాగం బిబిసి వార్త పంపే తీరును పర్యవేక్షించనున్నది' అని అధికారి ఒకరు తెలియజేశారు. ఆ రోజు పట్టపగలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి కూడా.

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

**కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు**

**మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ**



**శ్రీనగర్,ఏప్రిల్28 :** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# హెచ్‌ఆర్‌డి వైస్ చైర్‌పర్సన్‌గా శాంతికుమారి

**సీఎస్‌గా రామకృష్ణారావు నియామకం**

**సీఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్**



**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ చైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

# బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

**ఎక్కడా కానరాని మహిళలు**

**కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



**ప్రజానావ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే

మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.



# రేవంత్‌కు కేసీఆర్ అండదండలు

**ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం**

**బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు**

**ప్రజానావ, హైదరాబాద్ :** రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటేనని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేకపోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపి ఆ తరవాత వాళ్ళను చంపింది నిజం కాదా... ఆ ప్రభుత్వంలో మీరు కూడా భాగస్వాములే కదా? తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం
29 ఏప్రిల్ 2025




# అత్యాధునిక పద్ధతుల్లో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- అన్నదాన సత్రం నిర్మాణానికి టెండర్లు పూర్తి, త్వరలోనే పనులు ప్రారంభం
- కొల్లూరు మూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అన్నదాన సత్రం,క్యూ లైన్లు పరిశీలించిన ప్రభుత్వ విప్

**ప్రజానావ, వేములవాడ:** అత్యాధునిక పద్ధతుల్లో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదాన సత్రం నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం శృంగేరి పర్యటనలో భాగంగా కొల్లూరు మూకాంబిక అమ్మవారినీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత సంవత్సరం నవంబర్ 20 న శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన అభివృద్ధి విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పోన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.. రొజు రోజుకు పెరుగుతున్న రాజన్న భక్తుల సౌకర్యార్థం తిరుమల శ్రీ వెంగమాంబ అన్నదాన సత్రం తరహాలో వేములవాడ రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయి త్వరలోనే పనులు ప్రారంభం కానున నేపథ్యంలో కొల్లూరు మూకాంబిక అమ్మవారి సన్నిధిలో నిత్య అన్నదాన సత్యాన్ని, వంటశాల, డైనింగ్ హాల్, క్యూలైన్లను పరిశీలించారు. వారి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి,ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, అర్చకులు శరత్, సురేష్, శర్మ,ఏఈ రామకిషన్ రావు తదితరులు ఉన్నారు.

# లేఔట్ రూపాన్ని మార్చితే చర్యలు



- ఆక్రమణలు తొలగించాలన్న హైడ్రా కమిషనర్
- హైడ్రా ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులు
- దివ్యానగర్ లేఔట్‌లో హైడ్రా పోలీసు స్టేషన్‌కు వినతి

**ప్రజానావ, ఖైరతాబాద్:** లే ఔట్ రూపాన్ని మార్చవద్దని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు సూచించారు. ఎవరికి వారు.. వారికి అనుగుణంగా లే ఔట్ రూపాన్ని మార్చేసి ... రహదారులు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులందగా.. లే ఔట్‌లలో రహదారులు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాలపై చాలావరకు ఫిర్యాదులుండడంతో ఈ అంశంపై దృష్టి పెట్టాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. శేరిలింగంపల్లి మున్సిపాలిటీ, గచ్చిబౌలిలోని సర్వే నంబరు 124, 125లో 20 ఎకరాల పరిధిలో ఫెర్టిలైజర్ కార్పోరేషన్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కాలనీ లే ఔట్ ఉంది. 162 ప్లాట్లు కాగా.. రహదారులు, పార్కుల హద్దులు చెరిపేసి షెడ్డులు, నిర్మాణాలు చేపట్టి మొత్తం వాణిజ్య పరంగా సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధర్ రావు వినియోగించుకుంటున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ లే ఔట్‌లోని ప్లాట్లు, రహదారులు చూపాలని, వాటిని పునరుద్ధరించాలని అభ్యర్థించారు. రంగారెడ్డి జిల్లా పోచారం మున్సిపాలిటీలోని దివ్యానగర్ లేఔట్‌లో కూడా రహదారులను ఆక్రమించి షెడ్డులు, నిర్మాణాలు నల్లమల్లారెడ్డి చేపట్టారని కొంతమంది ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేశారు. తనకు అనుకూలంగా దివ్యానగర్ లేఔట్ ను మార్చుకుని ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టారని వాపోయారు. 200ల ఎకరాల దివ్యానగర్ లేఔట్ చుట్టూ ఉన్న ప్రహరీని తొలగించి.. రహదారుల్లో ఆంక్షలు లేకుండా చేసిన హైడ్రాకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. 2 వేలకు పైగా ఉన్న దివ్యానగర్ లే ఔట్‌లో హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని.. ఇందుకు అవసరమైన స్థలాన్ని తామిస్తామని అక్కడి భూ యజమానులు హనుమంతరెడ్డి, జైపాల్‌రెడ్డితో పాటు.. పలువురు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. శేరిలింగంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్, మసీదుబండ సీఎంసీ ఎన్‌క్లేవ్‌లో కూడా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ఆసిఫ్ పటేల్ అనే వ్యక్తి ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఎన్‌క్లేవ్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మున్సిపాలిటీలోని తౌతానికుంటలో మట్టి నింపి .. భగీరథమ్మ చెరువుకు వెళ్లే వరద కాలువలు మూసేయడంతో తమ నివాస ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తుతోందని గ్రీన్‌గ్రేస్ రెసిడెంట్స్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. □పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ గ్రామం సర్వే నంబరు 9, 10లోని పది ఎకరాల లే ఔట్‌లో పార్కుకు ఎకరం కేటాయించగా.. ఇప్పుడు అక్కడ కూడా ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని నివాసితులు హైడ్రాను ఆశ్రయించారు. ఇలా ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులందడంతో గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ ఇమేజీలలో గతంలో ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా ఉన్నది ఆన్‌లైన్‌లో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు పరిశీలించారు. ఆ నిర్మాణాలకు అనుమతులున్నాయా లేదా పరిశీలించి వెంటనే వాటిని తొలగించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# హైడ్రాకు అభినందనలు

### దారి చూపారంటూ కమిషనర్‌కు సత్కారం

**ప్రజానావ, తుర్కంయాంజల్:** 7 కాలనీలకు దారి చూపిన ఘనత హైడ్రాదని ఆయా కాలనీవాసులు అభినందించారు. ప్రధాన రహదారి మూత పడడంతో అంబులెన్సులు, స్కూల్ బస్సులు రాలేని పరిస్థితుల్లో 20 ఏళ్లుగా అవస్థలు పడ్డామని.. ఇప్పుడు హైడ్రా చర్యలతో ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యను పరిష్కరించారని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఉన్న హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారిని అభినందించారు. రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలోని శ్రీరంగాపురంకాలనీలో 45 అడుగుల ప్రధాన రహదారిపై అడ్డంగా కట్టిన ప్రహరీని హైడ్రా ఈ నెల 19న తొలగించిన విషయం విధితమే. యాపిల్ ఎవెన్యూ, శ్రీరంగాపురం, సాయినాథ్‌కాలనీ, సుందరయ్య కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ, ఇందిరమ్మ కాలనీ 1, ఇందిరమ్మ కాలనీ 2 నివాసితులు హైడ్రా కమిషనర్‌ను కలసిన వారిలో ఉన్నారు. ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో హైడ్రాను ఏర్పాటు చేసిందని కొనియాడారు. సామాన్యులకు అండగా ఉంటున్న ప్రభుత్వానికి, హైడ్రాకు దన్యవాదాలు తెలిపారు.



# కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ప్రజానావ, వేములవాడ:** రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆలయ ఈఓ కె వినోద్, ఇంజనీరింగ్ అధికారులతో శ్రీశ్రీశ్రీ విధుశేఖర సరస్వతి స్వామి వారిని దర్శించుకొనెందుకు శృంగేరి వెళ్లిన నేపథ్యంలో కొల్లూరు శ్రీ మూకాంబిక అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ట్రస్టు చైర్మన్ శాలువతో సత్కరించి ప్రసాదం అందజేసిన అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అన్నదాన భవన్ ను పరిశీలించి వేములవాడ రాజన్న ఆలయం లో నూతనంగా నిర్మించబోవు నిత్యాన్నదాన సత్రం కూడా ఈ మాదిరిగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారు ఆర్కిటెక్, చీఫ్ ఇంజనీర్ స్ధాపతి , ఆలయ అధికారులకు సూచనలు చేసినారు.

### బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ

### ఎస్పీ మహేష్ బీ గితే



**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ మహేష్. బి గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# భక్తులతో కిక్కిరిసిన ఎములాడ క్షేత్రం





**ప్రజానావ, వేములవాడ:** రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో పలువురు సిబ్బంది లడ్డు కౌంటర్లు, కళ్యాణ కట్ట, కొబ్బరి కాయలు కొట్టు స్థలము, క్యూ లైన్లు మొదలగు ప్రదేశాల్లో పర్యవేక్షించారు.



కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరు నుండి 20 కిలోమీటర్ల దూరంలో కటీల్ లో ఉన్న ప్రసిద్ధ దుర్గాపరమేశ్వరి ఆలయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ కె. వినోద్, ఆర్కిటెక్, స్థపతి, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సందర్శించి దర్శించుకున్నారు. ఈ నేపద్యంలో అక్కడ పూజాది కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

6 మంగళవారం 29 ఏప్రిల్ 2025

# "పూలే" సినిమాను ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలి

**ప్రజానావ, కోనరావుపేట:** భారతదేశ తొలి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర పోరాటం గురించిన "పూలే" సినిమాను అనంత్ మహదేవన్, తెరకెక్కించటం గొప్ప విషయం, వాస్తవ చరిత్ర ఆధారంగా ఉన్నది ఉన్నట్లుగా ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలని దీనికి కేంద్రం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ కోనరావుపేట మండల కన్వీనర్ అమర్ మహారాజ్, ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయాన కుల నిర్మూలన అనే తన పుస్తక సంకలనంలో 'మహాత్మ జ్యోతిరావు పూలే' చెప్పిన విధంగా ప్రపంచంలోనే అత్యంత అసమానతలతో కూడిన దుర్మార్గమైన ఈ దేశ సామాజిక మనువాద వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించాలని ఎక్కువ తక్కువ అను అసమానతలు లేని గొప్ప సమాజాన్ని కోరుకుంటున్నానని దాని కొరకే నా పోరాటమని చెప్పిన మాటే నాకు ఆదర్శం అని అందుకే మహాత్మ జ్యోతిరావు పూలే ను గురువులలో ఒక గురువుగా భావిస్తున్నానని చెప్పడం అద్వితీయం. అదేవిధంగా ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు ఏలుతున్న అగ్రకుల, బ్రాహ్మణవాద మనువాద శక్తులు చాలా కుట్రపూరితంగా బహుజనుల మహనీయులైన గౌతమ బుద్ధుడు, సామ్రాట్ అశోక చక్రవర్తి, సంతు రవిదాస్, సంత్ కబీర్ దాస్, ఛత్రపతి

- **ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ అమర్ మహారాజ్**

శివాజీ, మహాత్మ జ్యోతిరావు పూలే, సాహుజి మహారాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యవర్ కాన్షీరాం లాంటి మహనీయుల గురించిన పోరాటం వీధి బడి నుండి విశ్వవిద్యాలయం వరకు ఎక్కడ కూడా చెప్పకుండా, విన బడకుండా కనబడకుండా కుట్ర పన్నుతున్నారు. కానీ కల్పితాలకు కట్టుకతలకు పుట్టినిల్లైన అగ్రకుల, బ్రాహ్మణవాద మనువాద వ్యవస్థ అదే కట్టు, కల్పిత కథలకు ప్రచారం కల్పిస్తూ బహుజనుల్లో ఆధునిక మూఢాచారాలను పెంపొందిస్తుంది. వంద సంవత్సరాల బ్రిటిష్ పాలన బానిసత్వం కంటే మూడు వేల సంవత్సరాలుగా బహుజన కులాలపై అగ్రకుల, బ్రాహ్మణ వాద అణిచివేత బానిసత్వం అత్యంత హేయమైనదని అన్న పూలే వాదన ఈ దేశ బ్రాహ్మణ వాదులకు వణుకు పుట్టిస్తుందనీ ఎన్నో వివాదాస్పదమైన, అసభ్యకరమైన, బ్రాహ్మణవాద అనుకూల కల్పిత సినిమాలకు అభ్యంతరాలు తెలుపనప్పుడు ప్రపంచ మేధావి అయిన సామాజిక విప్లవకారుడు ప్రముఖ సంఘసంస్కరణవాది అయిన "పూలే" సినిమా నుండి ఎలాంటి కటింగులు చేయకుండా విడుదల చేయాలి. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి అని డిమాండ్ చేశారు.



ఒకవేళ విడుదలకు ఏదైనా ఆటంకాలు కల్పిస్తే బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం ఒక్కటై భారీ పోరాటానికి పిలుపునిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# ఆది శీనన్న పై అభిమానంతో రూపాయికే శుద్ధజలం

## నిమ్మపల్లిలో శుద్ధజలకేంద్రం ప్రారంభం



**ప్రజానావ, కోనరావుపేట:** ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పై అభిమానంతో కోనరావుపేట మండల కాంగ్రెస్ నాయకుడు బందెల సదానందం తన అభిమాన నాయకుడి లాగానే ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో ఒక్క రూపాయికే శుద్ధ జలం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో కాంగ్రెస్ మండల నాయకులు బందెల సదానందం, గ్రామ ప్రజలకు శుద్ధజలం అందజేయాలనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయితీ వాటర్ ప్లాంట్ అద్దెకు తీసుకోని తన స్వంత డబ్బులతో నీటిని శుద్ధి చేసి గ్రామ ప్రజలందరికి 1ఒక్క రూపాయికే త్రాగు నీటిని అందజేయడానికి గ్రామ పెద్దల సమక్షంలో శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రజలకు ఎలా మంచి చేస్తున్నాడో తన అడుగుజాడల్లో నడవాలని నేను పుట్టిన ఊరికి ఏదో ఒక్కటి చేయాలని నాకు తపన ఉండేదని అందుకే మా ఊరిలో ఉన్న పెద్దల సహకారంతో గ్రామ ప్రజలందరికి ఒక్క రూపాయికే వాటర్ బబుల్ శుద్ధ జలాన్ని అందిస్తున్నానని ఆయన అన్నారు.నేటి నుండి ఒక్క రూపాయికే నీటిని ప్రజలు తీసుకుపోవాలని కోరారు.శుద్ధజల కేంద్రం ప్రారంభానికి సహకరించిన అందరికి అయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఎండీ అజీమ్ ఫాష,మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్,డైరెక్టర్ వాల్య నాయక్,మాజీ ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్,గ్రామ నాయకులు గూడూరి నరహరి,అవుదుత శ్రీధర్,చీకటి మధుకర్,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజానావ, సిరిసిల్ల:** భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)చట్టం 2025పై అవగాహన సదస్సును సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూముల మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు.

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **చంద్రంపేటలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసుపుస్తకాలలో భూమి పటం ఉ ంటుందని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు.ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఇన్చార్జి తహసిల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో జీవిత ఖైదు

## 50 వేల రూపాయల జరిమానా

**ప్రజానావ, ఆసిఫాబాద్ :** హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదీ, 50 వేల రూపాయల జరిమానా విదిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తిర్యాని మండలం ఉల్లిపిట్ట గ్రామానికి చెందిన బోరకుంట మల్లయ్య ( 65 ) వ్యవసాయం చేసుకుంటూ, తనకు ఉన్న పాత ఇంట్లోనే ఒకడే ఉంటూ, జీవితం కొనసాగిస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమారులు( శ్యామ్ రావు, సోమయ్య,గణపతి/గణేష్ ) తనకున్న 5 ఎకరాలలో రెండున్నర ఎకరాలు ముగ్గురు కొడుకులకు సమానంగా పంచాడు. ఇంకా తన నాన్న పేరు మీద రెండున్నర ఎకరాలు మిగిలి ఉంది. ఈ మిగిలిన భూమిని సోమయ్య సాగు చేస్తూ, తన నాన్నను పోషిస్తూ, మిగిలిన డబ్బులు తన నాన్న అయిన మల్లయ్యకు ఇస్తున్నాడు. చిన్న కుమారుడు గణపతి/ గణేష్ వృత్తిరీత్యా మహారాష్ట్రలో నివాసం ఉంటున్నాడు. తన అవసరాల నిమిత్తం అప్పుడప్పుడు ఉల్లిపిట్ట గ్రామానికి వచ్చి వెళ్తుంటాడు. తన తండ్రి పేరు మీద ఇంకా భూమి ఉన్నదని అది నాకే చెందాలని ఎప్పటి నుండో ఆశిస్తున్నా అని, భూమి నాకు ఇవ్వకుంటే తన నాన్న అయిన మల్లయ్యను చంపేస్తానని, తన బాబాయ్ అయిన పాపయ్య కు గణపతి చెప్తూ వస్తున్నాడు. 18.04.2022 న తన తండ్రితో గొడవపడి, ఆస్తిపంచి ఇవ్వలేదని కోపంతో కర్రతో కొట్టి చంపాడని, ఉదయం చాలా సమయం గడిచినా కూడా తన తండ్రి లేవ లేదు అనే విషయాన్ని గ్రహించిన శ్యామ్ రావు, ఇంటి తలుపులు తెరిచి చూడగా రక్తపు మడుగులో చనిపోయి ఉన్నాడని, తన తండ్రిని మా తమ్ముడైనా బోర్ కుంట గణపతి చంపాడని 19.04.2022 న శ్యామ్ రావు ఇచ్చిన ఫిర్యాదుతో అప్పటి ఎస్.ఐ సి.హెచ్ రమేష్ కేసు నమోదు చేసి చేశారు. ప్రస్తుతం రెబ్బెన సిఐ బుద్ధ స్వామి,తీర్యాని ఎస్సై శ్రీకాంత్ లను సాక్షులను కోర్టులో పిపి జగన్మోహన్రావు హాజరు పరచగా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేష్ విచారణ జరగా నేరం చేసినట్లు రుజువు కావడంతో నిందితుడు గణపతి కి జీవిత ఖైదు, 50 వేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పి పి జగన్మోహన్ రావు, కోర్టు ఆసిఫాబాద్ డివిజన్ లైసెనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్, ప్రస్తుత ఆసిఫాబాద్ సబ్ డివిజన్ చిత్రరంజన్ , రెబ్బెన సిఐ బుద్దె స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్ , కోర్టు సిబ్బంది కానిస్టేబుల్ వినోద్ లను, జిల్లా ఎస్పీ శ్రీడివి శ్రీనివాసరావు అభినందించారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా • 209 దరఖాస్తుల స్వీకరణ

**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 26, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, హౌ సింగ్ శాఖకు 13 చొప్పున, తహసిల్దార్ కోనరావుపేట, తంగళ్ళపల్లికి 11 చొప్పున, సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయానికి 8, ఎస్పీ ఆఫీస్, తహసిల్దార్ ముస్తాబాద్ కు ఏడు చొప్పున, ఆయా ఇతర శాఖలు, విభాగాలకు కలిపి మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఆయా శాఖల ఉ న్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు?!

## అర్హులైన లబ్ధిదారులకు తీరని అన్యాయం...!

**ప్రజానావ, కాగజ్ నగర్ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకత అవకతలు జరిగినట్లు కాంగ్రెస్ యూత్ నాయకుడు యూసుఫ్ ఖాన్ ఆరోపించారు. సోమవారం ప్రజా వాణి లో అయన సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణంలోని 9 వార్డులో ఇందిరమ్మ ఇల్లు పథకం కొరకు 120 మంది దరఖాస్తు రాగా కేవలం 30 మందిని లబ్ధిదారులను అర్హులుగా చూపించి దాని నుండి కేవలం 8 మంది లబ్ధిదారులను ఎంపీక చేశారు. అది కూడా అనార్హులను ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. ఈ జాబితా రద్దు చేసి మరల సర్వే చేసి నిరుపేదలకు న్యాయం జరిగేటట్టు సర్వే చేయాలని ఆయన కోరారు. ఇందులో వార్డ్ ఆఫీసరు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మక్కై అవినీతికి పాల్పడినట్టు ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకాన్ని చెడ్డపేరు తెచ్చేందుకు కొందరు వ్యక్తులు ఇలా వ్యవహరిస్తున్నారన్నారు . అర్హులను ఇవ్వకుండా అనర్హుల ను ఇవ్వడం జరుగుతుందని బాధ్యులైన వార్డు ఆఫీసర్ చర్యలు తీసుకోని, ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని ఆయన కోరారు.

# వారెవ్వా వైభవ్..

## ఐపీఎల్‌లో 14 ఏండ్ల బాలుడి విధ్వంసక శతకం

### 35 బంతుల్లోనే సెంచరీతో సరికొత్త చరిత్ర
### లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డు
### ఐదు ఓటముల తర్వాత రాజస్థాన్‌కు తొలి గెలుపు





**జైపూర్:** బడి ఈడు కూడా దాటని పాలబుగ్గల పసివాడు వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) ఐపీఎల్-18లో పాత రికార్డుల దుమ్ముదులిపి సరికొత్త చరిత్ర సృష్టించాడు. 14 ఏండ్లకే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఈ బీహార్ చిచ్చరపిడుగు.. జైపూర్‌లో సృష్టించిన పరుగుల సునామీకి 2025 సీజన్‌లో వరుస ఓటముల తర్వాత రాజస్థాన్ రాయల్స్ గెలుపు బాట పట్టింది. వైభవ్ విధ్వంసక శతకానికి తోడు యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 70 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) అజేయ అర్ధశతకంతో రెచ్చిపోగా.. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 15.5 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 రన్స్ చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు), జోస్ బట్లర్ (26 బంతుల్లో 50 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించారు. వైభవ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**చిచ్చరపిడుగు వైభవ్**

కండ్లెదుట భారీ లక్ష్యం. రాజస్థాన్ గత ఐదు మ్యాచ్‌ల ప్రదర్శనతో పాటు గుజరాత్ బౌలర్ల జోరు చూస్తే రాయల్స్‌కు 'ఈ మ్యాచ్ కూడా గోవిందా!' అనుకున్నారంతా. కానీ ఇటీవలే 18 ఏండ్లు నిండిన ఐపీఎల్ కంటే తక్కువ వయసున్న వైభవ్.. జైపూర్‌లో టైటాన్స్ బౌలర్లపై పిడుగులా విరుచుకుపడ్డాడు. సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్, రషీద్ ఖాన్ వంటి బౌలర్లను క్లబ్‌స్థాయి బౌలర్లుగా మార్చేసి జైపూర్‌లో పరుగుల సునామీని సృష్టించాడు. మ్యాచ్‌లో వైభవ్ 101 పరుగులు చేస్తే అందులో సిక్సర్లు, బౌండరీల రూపంలోనే ఏకంగా 94 పరుగులు వచ్చాయంటే బంతిని అతడు ఎంత కసిగా బాదాడో అర్థం చేసుకోవచ్చు. సిరాజ్ తొలి ఓవర్లో తాను ఎదుర్కొన్న రెండో బంతిని లాంగాన్ మీదుగా సిక్సర్‌గా మలిచిన వైభవ్.. ఇషాంత్ శర్మ వేసిన 4వ ఓవర్లో 6, 6, 4, 6, 4తో ఏకంగా 28 పరుగులు పిండుకున్నాడు. వాషింగ్టన్ ఐదో ఓవర్లో రెండు భారీ సిక్స్‌లు, ఓ బౌండరీతో 17 బంతుల్లోనే ఐపీఎల్‌లో అతడు తొలి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. వైభవ్, జైస్వాల్ జోరుతో పవర్ ప్లేలోనే రాయల్స్ 87/0గా నిలిచింది. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న అఫ్గాన్ బౌలర్ కరీమ్ జన్నత్ ఓవర్లో అయితే బాదుడును వైభవ్ మరోస్థాయికి తీసుకెళ్లాడు. ఆ ఓవర్లో 6, 4, 6, 4, 4, 6తో ఏకంగా 30 రన్స్ రాబట్టి 90లలోకి వచ్చాడు. రషీద్ 11వ ఓవర్లో రెండో బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్సర్‌తో 35 బంతుల్లోనే అతడి తొలి శతకం పూర్తయింది. సెంచరీ తర్వాత వైభవ్.. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయినా జైస్వాల్.. సారథి రియాన్ పరాగ్ (32*) గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

**టాప్-3 రాణించినా..**

ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న గుజరాత్ టాపార్డర్ బ్యాటర్లు రాజస్థాన్‌తోనూ రాణించారు. ఓపెనింగ్ ద్వయం సుదర్శన్ (39), గిల్ తొలి వికెట్‌కు 10 ఓవర్లలోనే 93 పరుగులు జోడించి టైటాన్స్‌కు శుభారంభం అందించారు. పవర్ ప్లేలో ఈ ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా ఆడటంతో 6 ఓవర్లకు గుజరాత్ వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది. భారీ మెరుపులేమీ లేకపోయినా ఈ జోడీ నిలకడగా రన్స్ రాబట్టింది. హసరంగ పదో ఓవర్లో స్వీప్ షాట్‌తో 29 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. రెండో స్పెల్‌లో బంతినందుకున్న తీక్షణ 11వ ఓవర్లో రెండో బంతికి సుదర్శన్.. పరాగ్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. బట్లర్ రాకతో గుజరాత్ ఇన్నింగ్స్‌కు ఊపొచ్చింది. ఫిఫ్టీ తర్వాత గిల్.. యుధ్వీర్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లు దంచగా హసరంగ ఓవర్లో బట్లర్ 6, 6, 4, 6 బాది 24 పరుగులు పిండుకున్నాడు. శతకం వైపునకు సాగుతున్న గిల్‌ను తీక్షణ 17వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. గిల్ నిష్క్రమించినా ఆఖర్లో బట్లర్ దూకుడుతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది.

1 టీ20లలో అత్యంత పిన్న వయసులో శతకం చేసినవారిలో వైభవ్ (14 ఏండ్ల 32 రోజులు)దే తొలిస్థానం. మహారాష్ట్రకు చెందిన విజయ్ జోల్ (18 ఏండ్ల 118 రోజులకు) రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు.

2 ఐపీఎల్‌లో వైభవ్‌ది రెండో అత్యంత వేగవంతమైన శతకం. క్రిస్ గేల్ (30 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్ తరఫున ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ వైభవ్‌దే.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 209/4 (గిల్ 84, బట్లర్ 50 నాటౌట్, తీక్షణ 2/35, సందీప్ 1/33)

రాజస్థాన్: 15.5 ఓవర్లలో 212/2 (వైభవ్ 101, జైస్వాల్ 70*, రషీద్ 1/24, ప్రసిద్ధ్ 1/47)

# కేఎల్ రాహుల్‌తో ఆడుకున్న కోహ్లీ.. వైరల్ అవుతున్న వీడియో



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో క్లోజ్ ఫ్రెండ్స్ కూడా శత్రువులుగా మారిపోతారు. గ్రౌండ్ దాటితే అంతా ఫ్రెండ్లీగానే ఉన్నా.. వేర్వేరు జట్ల తరఫున ఆడుతున్నప్పుడు మాత్రం ఫ్రెండ్స్ కూడా ఎనిమీస్ అయిపోతారు. టీమిండియాకు ఆడుతూ మంచి ఫ్రెండ్స్‌గా మారిన స్టార్లు విరాట్ కోహ్లీ-కేఎల్ రాహుల్ మధ్య కూడా ఇలాంటి రైవల్రీనే నడుస్తోంది. ఐపీఎల్‌లో వీళ్లిద్దరి మధ్య కనిపించని శత్రుత్వం కొనసాగుతోంది. నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లోనూ ఇదే కంటిన్యూ అయింది. ఇద్దరూ ఆల్మోస్ట్ గొడవ పడటం, టీజ్ చేయడం వరకూ వెళ్లింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

**గిరి గీసి మరీ..**

డీసీ-ఆర్సీబీ మ్యాచ్ ముగిశాక రాహుల్ దగ్గరకు వెళ్లి టీజ్ చేశాడు కోహ్లీ. కాంతార మూవీ మాదిరిగా ఇలా సెలబ్రేట్ చేసుకున్నావ్ కదా అంటూ చేతితో చూపిస్తూ అతడ్ని ఏడిపించాడు కింగ్. దీంతో పక్కనే ఉన్న కరుణ్ నాయర్ నవ్వుల్లో మునిగిపోయాడు. రాహుల్ కూడా దాన్ని సరదాగా తీసుకోవడంతో అతడ్ని హగ్ చేసుకున్నాడు కోహ్లీ. లాస్ట్ టైమ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డీసీ వర్సెస్ ఆర్సీబీ మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో 93 పరుగులతో సత్తా చాటిన రాహుల్.. ఇది తన అడ్డా, హోమ్ గ్రౌండ్ అంటూ కాంతార చిత్రంలో రిషబ్ శెట్టి మాదిరిగా గిరి గీసి సెలబ్రేట్ చేసుకున్నాడు.

**మనసులో పెట్టుకొనే..**

కాంతార సెలబ్రేషన్ మనసులో పెట్టుకున్న కోహ్లీ నిన్నటి మ్యాచ్‌లో డీసీ ఓడటం, రాహుల్ బ్యాట్‌తో అనుకున్నంత సక్సెస్ కాకపోవడంతో అతడ్ని టీజ్ చేశాడు. సెలబ్రేట్ చేశావుగా.. ఏమైంది అంటూ ఆటాడుకున్నాడు. కాగా, నిన్నటి మ్యాచ్‌లో కోహ్లీ-రాహుల్ మధ్య తీవ్ర వాదన కూడా జరిగినట్లు తెలుస్తోంది. విరాట్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కేఎల్ కీపింగ్ చేస్తుండగా ఇది జరిగింది. డీసీ ఫీల్డ్ సెట్ చేయడానికి ఎక్కువ టైమ్ తీసుకోవడంతో కోహ్లీ అసంతృప్తిగా ఉన్నాడని.. దీని మీదే కేఎల్‌కు కంప్లయింట్ చేశాడని, అందుకే వాగ్వాదం జరిగిందని సమాచారం.



## ఐపీఎల్‌లో మ్యాచ్‌ల పెంపు?

### 2028 సీజన్‌లో 94 మ్యాచ్‌లకు ప్లాన్

న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి కాసుల వర్షం కురిపిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో మ్యాచ్‌ల సంఖ్యను మరింత పెంచేందుకు బోర్డు సన్నాహకాలు మొదలు పెట్టింది. 2022 సీజన్ నుంచి 10 జట్లతో 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా.. 2028 నాటికి మ్యాచ్‌ల సంఖ్యను 94కు పెంచాలని యోచిస్తున్నట్టు ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ తెలిపారు. ప్రస్తుతమున్న మీడియా హక్కుల కాలపరిమితి (2027) ముగిసిన వెంటనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముందని ఆయన చెప్పాడు.

## ఏషియన్ బేస్‌బాల్ టోర్నీకి భారత్

బ్యాంకాక్ : ఏషియన్ బేస్‌బాల్ టోర్నీకి భారత మహిళల జట్టు అర్హత సాధించింది. క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన సూపర్ రౌండ్ స్టేజ్‌లో భారత్ 6-5 తేడాతో థాయ్‌లాండ్‌పై గెలిచి పసిడి పోరుకు దూసుకెళ్లింది. మంగళవారం జరిగే తుది పోరులో ఇండోనేషియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. థాయ్‌లాండ్, పాకిస్థాన్ కాంస్య పోరులో తలపడనున్నాయి. ఈ టోర్నీ ఫైనల్లో నిలిచిన రెండు జట్లు నేరుగా ఏషియన్ చాంపియన్‌షిప్‌నకు అర్హత సాధిస్తాయి.





# మాల్దీవుల్లో సన్‌రైజర్స్ రిలాక్సేషన్..

**న్యూఢిల్లీ:** గత సీజన్‌లో అద్భుతంగా రాణించి ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఈ ఏడాది మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది వరుస పరాజయాలతో డీలా పడింది. అయితే శుక్రవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతవగా, సన్‌రైజర్స్ అవకాశాలు మాత్రం ఇంకా సజీవంగా ఉన్నాయి.

టోర్నీ ఒత్తిడిని పక్కన పెట్టి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు సేద తీరేందుకు మాల్దీవులకు వెళ్లారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడాల్సిన తర్వాతి మ్యాచ్‌కు ముందు దాదాపు వారం రోజుల పాటు విశ్రాంతి దొరికింది. దీంతో సన్‌రైజర్స్ టీమ్ మాల్దీవులకు బయల్దేరింది. అక్కడ రిసార్ట్‌లో ఒక్కొక్కరూ ఒక్కోలా ఎంజాయ్ చేస్తున్నారు. యువ ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వాలీబాల్ ఆడుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇక, ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశలో మిగిలిన 5 మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ప్యాట్ కమిన్స్ నేతృత్వంలోని జట్టు లీగ్ దశలో 8 విజయాలు సాధించినట్లయితే 16 పాయింట్లు లభిస్తాయి. దాంతో టాప్-4లో నిలిచి ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంది. అయితే అది ఇతర జట్ల విజయాల మీద కూడా ఆధారపడి ఉంటుంది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..





## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో

తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది.

19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.



## హీటెక్కించే లుక్స్ లో సామ్..

సౌత్ సినిమా ప్రపంచంలో బ్యూటీఫుల్ హీరోయిన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని అందుకున్న టాప్ హీరోయిన్స్ లిస్టులో సమంత రూత్ ప్రభు ఒకరు. సినిమాల్లో తన నటనతోనే కాదు, వ్యక్తిత్వంతోనూ మిలియన్ల మంది అభిమానులను సంపాదించుకుంది. సమంత కెరీర్‌దిశలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా, ఆమెకు ఉన్న ఫైట్ స్పిరిట్ వేరే లెవెల్ అని చెప్పవచ్చు. ఇక లేటెస్ట్ గా, ఆమె పుట్టినరోజు సందర్భంగా 'ఫెమినా' మాగజైన్ విడుదల చేసిన మర్చ్ 2024 కవర్ స్టోరీస్ మరింత హైలైట్ అయ్యాయి.

ఈ ఫోటో షూట్‌లో సమంత డిఫరెంట్ స్టైల్ తో ఆకట్టుకుంది. వైట్ లేస్ కాస్ట్యూమ్ నుంచి స్టైలిష్ మోడర్న్ అవతారాల వరకు ఆమె ప్రతీ ఫోటో ఒక కొత్త స్టిల్ లా అనిపిస్తోంది. ప్రత్యేకంగా బ్లాక్ క్రియేటివ్ డిజైన్ గౌన్‌లో సమంత అందాన్ని వర్ణించడానికి మాటలు చాలవు. ఆ డ్రెస్‌లో ఆమె సూపర్ కాన్ఫిడెన్స్‌తో పోజులు ఇవ్వడం చూసి ఫ్యాషన్ లవర్స్ మైమరచిపోయారు.

'ఫెమినా' కవర్ పేజీపై సమంతను చూసిన ప్రతి ఒక్కరూ బ్యూటీఫుల్ హీరోయిన్! అంటూ కామెంట్స్ చేస్తున్నారు. నిజంగానే, ఆమెలో ఉన్న ధైర్యం, గ్లామర్, గ్రేస్ అన్నీ కలిపి ఒక రేర్ కాంబినేషన్. గోల్డెన్ కార్సెట్ లుక్‌లోనూ ఆమె మరింత స్టన్నింగ్‌గా కనిపించింది. ప్రతి డ్రెస్‌ని తనదైన స్టైలిష్ స్వాగ్‌తో క్యారీ చేయగల గుణం సమంతను ప్రత్యేకం చేస్తోంది.

## గ్యాప్ ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!

సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్. మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త. దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరించింది సంయుక్త.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల్లో వెలువడుతున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల్లో, పట్టణంలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

మండలాల్లో, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్

స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి

నోట్: 'ప్రజానావ' సంస్థ పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే యాజమాన్యం దృష్టికి తీసుకొస్తే కఠినచర్యలు తీసుకుంటాం

9676667020, 7288825681

Indane
IndianOil SAFE.RELIABLE.CONVENIENT
Chhotu
5 కేజీల ఇండెన్ FTL సిలిండర్
• అడ్రస్‌తో పనిలేదు..
• ఏదైనా అమ్మకం పాయింట్ వద్ద రీఫిల్ చేసుకోవచ్చు




శ్రీ భువనేశ్వరి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ
కూరగాయల మార్కెట్, వేములవాడ.
ఫోన్; 08723-238989.



మా వద్ద ఫైర్ బాల్స్ లభించును


వి. కిషోర్

మున్నా 2 కేజీ సిలిండర్, ఇప్పుడు అతి తక్కువ ధరలో..
MUNNA
అన్నీ కొత్త 2 కేజీల ఇండెన్ FTL సిలిండర్
అడ్రస్‌తో పనిలేదు..
త్వరగా అందుబాటులో..
సరసమైన ధరలో..

మీ వద్ద ఉన్న ఐరన్ సిలిండర్లు తీసుకొని ఫైబర్ సిలిండర్లు ఇవ్వబడును
గమనిక: మా వద్ద సురక్ష ట్యూబ్స్ లభించును




Cylender : మా వద్ద 2 కేజీల మున్నా, 5 కేజీల చోటు సిలిండర్లు (FTL) అందుబాటులో ఉన్నవి..

Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**